ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వ్యవసాయ శాఖ

# పొలం పిలుస్తోంది - గుంటూరు జిల్లా

## మొక్కజొన్నపై నూతన విధ్వంసక కత్తెర పురుగు (ఫాల్ ఆర్మీ వార్మ్)

## నివారణ చర్యలు

మొక్కజొన్న పైరుపై ప్రస్తుతం వ్యాపించి తీవ్ర నష్టం కలుగజేస్తున్న కత్తెర పురుగు దక్షిణ అమెరికా ప్రాంతానికి చెందినది. ఇది ఆఫ్రికా దేశాల ద్వారా భారతదేశంలోని కర్ణాటక రాష్ట్రంలోకి ప్రవేశించినది. తదుపరి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో దీని ఉధృతిని గమనించటమైనది.

గత సంవత్సరం రబీలో గుంటూరు జిల్లాలో 56,000 హెక్టార్లలో మొక్కజొన్న మరియు 34,000 హెక్టార్లలో జొన్న పండించడం జరిగినది. ఇప్పటికే ఖరీఫ్‌లో తీపి మొక్కజొన్నపై కత్తెర పురుగు ఉనికిని గమనించడమైనది. కావున ఈ సంవత్సరం సాగు చేయబోవు రైతు సోదరులు అధిక నష్టం కలిగించుచున్న అతి విధ్వంసక కత్తెర పురుగు నివారణకు ఈ క్రింద సూచించిన విషయాలపై అవగాహన కల్పించుకొని తగు జాగ్రత్తలు సకాలంలో తీసుకొని నివారణ చర్యలు చేపట్టవలసినదిగా వ్యవసాయశాఖ కోరడమైనది.

### జీవిత చక్రం:

వాతావరణ పరిస్థితులను బట్టి జీవిత కాలం ఒకటి నుండి మూడు నెలలు ఉంటుంది. రెక్కల పురుగులు గ్రుడ్లను ఆకు క్రింది భాగములలో సముదాయాలలో పెట్టి దూది వంటి వదార్థముతో కప్పుతుంది. ఈ గ్రుడ్లు ఆకుపచ్చ, నలుపు, బూడిద రంగులలో ఉంటే అవి కత్తెర పురుగు గ్రుడ్లుగా గుర్తించాలి. 900 - 1500 గ్రుడ్లను పెట్టగలదు. లార్వా పెరుగుదలలో 6 దశలు ఉంటాయి. లార్వా భూమిలో కోశస్థ దశకు చేరుకుంటుంది.

మొక్కజొన్నతో పాటు సుమారు 80 నుండి 100 ఇతర పంటలపై కూడా ఆశిస్తుంది. కూరగాయలు, వరి, చెఱకు, జొన్న మొదలగునవి.



## గుర్తింపు చిహ్నలు :



ఎదిగిన పురుగు తలపై తిరగబడిన 'Y' ఆకారం గుర్తు ఉంటుంది.

తోక భాగంలో చతురస్రాకారంగా నాలుగు నల్లని మచ్చలు ఉంటాయి.

## నష్టపరిచే విధానం:

లార్వా మొక్కజొన్న కాండం, ఆకులను తింటుంది. మొదటి దశ లార్వా ఆకులను తింటూ ఆకులపై రంధ్రాలు చేస్తుంది. ఇటువంటి రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయి. లార్వా పెరుగుతున్న కొద్దీ ఆకుల చివరల నుండి తింటూ, ఆకులను కత్తిరించినట్లుగా అగుపిస్తూ, ఆకులను పూర్తిగా తిని వేయుట గమనించవచ్చు. ఆకు సుడులను కూడా తినివేయును.

## కత్తెర పురుగు యాజమాన్యము:

1. ఏరివేయడం : లార్వాలను ఏరివేసి నాశనం చేయాలి.
2. ట్రైకో గ్రామా బదనికలను పొలాలలో విడుదల చేయాలి.
3. గ్రుడ్ల సముదాయాన్ని గమనించిన వెంటనే వేప సంబంధిత మందులను వాడుకోవాలి.
4. ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు:

   క్లోర్‌పైరిఫాస్ 20 EC @2.5 మి.లీ. / లీటరు (లేదా)

   క్వినాల్ ఫాస్ 25 EC @2.0 మి.లీ. / లీటరు

   ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు:

   ఎమామెక్టిన్ బెంజోయేట్ 5 SG @ 0.4 గ్రా./ లీటరు

   (లేదా) స్పైనోశాడ్ 45 SC @ 0.3 మి. లీ. / లీటరు

   ఆకు సుడులలో ఉదయం లేదా సాయంత్రంగాని పిచికారీ చేస్తే సమర్థవంతంగా నివారించుకోవచ్చు.
5. విషపు ఎరలు:

   10 కిలోల తవుడుకు 2 కిలోల బెల్లం కలిపి థయోడికార్బ్ పొడి మందును 100 గ్రా. కలిపి చిన్న చిన్న ఉండలుగా చేసి సుడులలో వేసుకోవాలి.
6. పురుగు యొక్క ఉనికిని గుర్తించడానికి పొలంలో అక్కడక్కడ లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి.

ఇతర వివరములకు మీ మండల వ్యవసాయాధికారిని సంప్రదించండి.

**జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు**

గుంటూరు జిల్లా